www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక



# తెలంగాణ జిల్లాలు



# తల్లిదండ్రుల తర్వాత అన్నీ తానై..

## వార్డెన్ సార్ మా పాలిట దేవుడు..

- తప్పుడు ఆరోపణలు చేస్తూ కొందరు ముందుకొస్తున్నరు
- ముక్తకంఠంతో నేటి ఫోకస్‌న్యూస్‌తో తెలిపిన విద్యార్థులు




ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్ జులై 28:

జన్మనిచ్చిన మా తల్లిదండ్రుల తర్వాత అన్నీ తానై మమ్మల్ని మంచిగా మా వార్డెన్ రాములు సార్ చూసుకుంటున్నారని గిరిజన హాస్టల్ విద్యార్థులు ముక్తకంఠంతో ఆదివారం నేటి పోకస్ న్యూస్ తో తెలిపారు. ప్రభుత్వం నుండి వస్తున్న పౌష్టికాహారం మెనూ ప్రకారం టైం ప్రకారం అందిస్తూ మా కడుపులు నింపుతున్నారని వారు సంతోషం ప్రకటించారు. వార్డెన్ సారు మా పాలిట ఓ దేవుడిలా విద్యార్థులమంతా భావిస్తున్నామని తెలిపారు. మూడు పూటల కడుపునిండా భోజనం చేస్తూ విద్యను అభ్యసిస్తున్నామన్నారు. కొంతమంది పనిగట్టుకుని మా



వార్డెన్ సారుపై తప్పుడు ఆరోపణలు చేస్తూ... సరికాదని విద్యార్థులు తెలిపారు. నాణ్యమైన భోజనంతో పాటు.. కాస్మోటిక్స్.. పండ్లు, చికెన్, గుడ్లు, రోజువారీగా

మిగతా 2లో..

# అయ్యా.. ఎమ్మెల్యే సార్..

# వార్డెన్ సస్పెండ్ చేయండి

- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు
- దోమలు, ఈగలు, దుర్వాసనతో కంపుకొడుతున్న అమ్రాబాద్ ఎస్సీ హాస్టల్

2 లో..

## ఎస్సీ ఏ, సీ హాస్టల్‌లో తీవ్ర నీటి ఎద్దడి..





# అంధునికి పోలీసుల ఆసరా..

2 లో..



2 లో..











# అంధునికి పోలీసుల ఆసరా..

- నిలువనీడలేని కుటుంబానికి ఇళ్ళు కట్టించి ఇచ్చిన మానవత్వం..

**మహబూబాద్, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు)-జులై 28:**

ఖాకీ దుస్తుల్లో ఉన్న కరుణామూర్తులంటూ ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ కు, పోలీస్ అధికారులకు.., చేతు లు జోడించి మొక్కిన నిరుపేద కుటుంబం. మహబూబా బాద్ జిల్లా నర్సింహులుపేట మండలం పెద్దనాగారంలో మందుల నాగన్న అనే అంధుడు తల్లిదండ్రులతో కలిసి జీవిస్తున్నాడు. కంజర కొడుతూ.. పాటలు పాడుతూ యాచకవృత్తితో నాగన్న జీవించేవారు. కంటిచూపు లేక పోవడంతో తల్లిదండ్రుల తోడుగా యాచిస్తూ జీవించేవా డు. పెద్దనాగారంలో నిలువనీడ కూడా లేకపోవడంతో ఓ..ప్లాస్టిక్ పట్టా కట్టుకొని ఎండకుఎండుతూ.. వానకు తడుస్తూ.. చలికి వణుకుతూ దయనీయంగా జీవించేవా డు. నర్సింహులుపేట ఎస్ఐ సతీష్ ద్వారా ఈ..విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ మానవత్వంతో స్పందించారు. నిలువనీడలేని ఆ.. అంధుని కుటుంబానికి పోలీసులే ఆసరాగా మారాలనే ఆలోచనతో ముందుకు సాగారు. ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ మంచిమనసులో పుట్టిన ఆలోచన, ఆచరణలోకి వ చ్చింది. ప్లాస్టిక్ కవర్ నీడలో బ్రతుకొక నరకంగా గడిపిన ఆ..కుటుంబానికి భరోసా లభించింది. కనీసం వారు కలలో కూడా ఊహించుకోనట్లుగా పక్కాగృహాన్ని పోలీస్ శాఖ స్వయంగా నిర్మించి బహుమతిగా ఇచ్చింది. మహ బూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ స్వయంగా పెద్దనాగారం వచ్చి అంధుడు మందుల నాగన్న తో కలిసి ఇంటిని ప్రారంబించారు.

### కుచేలుని ఇంటికి ఆ..శ్రీకృష్ణుడు కదిలివచ్చినట్టుగా..!

కంటిచూపులేని, నిలువనీడైనాలేని ఓ..కఠికదరిద్రుని ఇంటికి జిల్లాపోలీస్ బాస్ కదిలిరావడం.. కానుకగా ఏకంగా ఓ..ఇంటినే బహుమతిగా ఇవ్వడంతో ఆ..కుటుం బం ఆనందబాష్పాలతో తడిసి ముద్దయ్యింది.. మహబూ బాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ లోని మానవీ యకోణాన్ని, ఎస్పీ దిశనిర్దేశకత్వంలో జిల్లాపోలీస్ ల పని తీరును ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు. శభాష్ మహబూ బాబాద్ పోలీస్ అంటూ అభినందనలతో ముంచెత్తుతున్నారు.

# తల్లిదండ్రుల తర్వాత అన్నీ తానై..









(మొదటిపేజీ తరువాయి..)

స్నాక్స్ ఇవ్వడం జరుగుతుందని విద్యార్థులు అన్నారు. హాస్టల్ పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేందుకు వర్కర్లతో పని చేస్తూ ఈగలు, దోమల బెడద లేకుండా శానిటైజర్ చేస్తున్నారన్నారు. మరో రెండు రోజుల్లో మా హాస్టల్ నుండి వేరే చోటకు ట్రాన్సర్ కావడం పట్ల మేమెంతో చింతిస్తున్నామని నేటి ఫోకస్ న్యూస్ తో విద్యార్థులు చరణ్, నవీన్, జగదీష్, సురేష్, రాకేష్, జగదీష్ లతో పాటు మరి కొంతమంది తెలిపారు.

**ఎస్టి హాస్టల్ వార్డెన్ రాములు వివరణ..:**
హాస్టల్లో బాత్రూంలో సమస్య కొంతవరకు ఉన్నది వాస్తవ మే అని వాటిని పునరుద్ధించేందుకు ట్రైబల్ వెల్ఫేర్ పై అధికారికి దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలో హైదరాబాద్ నుండి కమిషనర్ ఆదేశాలను సారం మూడు లక్షల 50 వేల రూపాయలతో టాయిలెట్లను పునరుద్దినందుకు నిధులు మంజూరు అవుతాయన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న విధంగా మెనూ ప్రకారం కడుపునిండా భోజనంతోపాటు పండ్లు, గుడ్లు, చికెన్, స్నాక్స్ ఇవ్వడం జరుగుతుందని నేటి ఫోకస్ న్యూస్ తో ముఖాముఖి మాట్లాడడం జరిగింది.

# అయ్యా ఎమ్మెల్యే సార్.. వార్డెన్‌ను సస్పెండ్ చేయండి

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్, జూలై 28:**

అమ్రాబాద్ మండల కేంద్రంలో ఉన్న ఎ అండ్ సి రెండు హాస్టల్లో వార్డెన్ గా కొనసాగుతున్న వారిని అయ్యా ఎమ్మెల్యే సార్ హాస్టల్ పై దృష్టి పెట్టి... బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులు హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థుల భవిష్యత్తుపై దృష్టి పెట్టని వార్డెన్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని నాగర్కర్నూల్ జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు అన్నారు. ఆదివారం అమ్రాబాద్ మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ ఏ మరియు బి హాస్టల్లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు సందర్శించడం జరిగింది. హాస్టల్ చుట్టు పక్కల పరిసరాలను పరిశీలించిన అనంతరం విద్యార్థులతో హాస్టల్ సమస్యలు ఈ విధంగా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ..... నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు ఎంతో ఆశతో చదువుకోవాలని సంకల్పంతో విద్యార్థులు ముందుకు వస్తే వారి జీవితాలపై ఆటలాడుకుంటున్నారని అలాంటి వార్డెన్ తక్షణమే సస్పెండ్ చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. భోజనం చేసిన అనంతరం కనీసం ప్లేట్లు కడుక్కోవడానికి, కాలకృత్యాలు తీర్చుకోవడానికి నీళ్లు లేక విద్యార్థులు హరిగోశపడుతూ.... సమీపంలో ఉన్న ఫైర్ స్టేషన్ దగ్గరికి వెళ్లి నీళ్లు తెచ్చుకొని రోజులు వెళ్లదీస్తున్నారని ఆయన వార్డెన్ పై అగ్రహం వ్యక్తం చేశాడు. ఎస్సీ ఏ విద్యార్థులు 80, ఎస్సీ సి విద్యార్థుల సంఖ్య 80 ఉన్నారని తెలిపారు. రెండు హాస్టల్లో మొత్తం 160 మంది ఉన్నరన్నారు. హాస్టల్లో 20 బాత్రూంలు



ఉన్నప్పటికీ అందులో ఒకటి కూడా ఉపయోగంలో లేదని ఆయన తెలిపారు. వర్షాకాలం సీజన్లో బాత్రూంలో కంపు,.. దుర్వాసన... వెదజల్లుతుందన్నారు. హాస్టల్ ప్రాంగణంలో పెంట కుప్ప.. చెత్తాచెదారంలా దర్శనమిస్తుందన్నారు. ఎప్పుడు హాస్టల్ విద్యార్థులు ఉండే చోట ఎండిపోయిన చెట్లు దర్శనమిస్తున్నాయన్నారు. ఆ చెట్లు ఏ సమయంలో విరిగిపడి విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉంటుందోనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్లో విద్యార్థుల సమస్యలు అంత ఇంతా కావని ఆయన ఆరోపించారు. ఇంత జరుగుతున్న సంబంధిత వార్డెన్ నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం పట్ల ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. హాస్టల్లో ఉన్న రెండు బోర్లు రిపేరు లో ఉన్నాయని తెలిపారు. ఇట్టి విషయంపై స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ లు స్పందించి వార్డెన్లు వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయనతోపాటు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గోలి రాజు, జిల్లా నాయకులు శంకర్ గౌడ్, మొగిలి గణేష్, విద్యార్థులు యశ్వంత్, రామ్ లక్ష్మణ్, శివ, జస్వంత్, భాను ప్రకాష్, రాము, శ్రీకాంత్, పరశురాములు, సాయికుమార్, నరేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్ వార్డెన్ వివరణ

హాస్టల్లో విద్యార్థులకు ఎప్పుడు అందుబాటులో ఉండి వారి అవసరాల నిమిత్తం కోసం పనిచేస్తూ ముందుకు వెళుతున్నానని వార్డెన్ ఆదివారం నేటి ఫోకస్ న్యూస్ తో ఫోన్ ద్వారా తెలిపాడు. విద్యార్థులకు నీటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు మినరల్ వాటర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనం తోపాటు వాళ్లకు కావాల్సిన మౌలిక వసతులను కల్పిస్తున్నామని తెలిపారు. కావాలని నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. నేను లేని సమయంలో విద్యార్థులతో తప్పుడు ఆరోపణలు చేయించడం సరికాదన్నారు. విద్యార్థుల అవసరాల కోసమే నేను ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్నానని తెలిపారు. దోమలు ఈగలు రాకుండా ఆశలు పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించడం జరుగుతుందని.. విద్యార్థులకు రాత్రి వేళలో దోమలు కరవకుండ మస్కిటో కాల్స్ ను అందించడం జరుగుతుందన్నారు.



# ఆషాడం బోనాల సందర్భంగా వివిధ ఆలయాలను దర్శించుకున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్) జూలై :28**

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మారేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1998-1999 సంవత్సరం పదో తరగతి విద్యార్థులతోపాటు వారి కుటుంబ సభ్యులు. వారి పిల్లలు గురువులతో కలసి ఆదివారం సదాశివపేట శివారులోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనంఏర్పాటు చేసారు.అప్పటి ఉపాధ్యాయులు గీయాసోద్దీన్, నరేందర్ కుమార్, వెంకటేశ్వర్లులకు పూలమాల శాలువతో సత్కరించి జ్ఞాపికలు అందజేసి అభినందించారు. అందరు కలసి సహా పంక్తి భోజనాలు చేశారు. అప్పటి రోజులు గుర్తు చేసుకున్నారు.సాయంత్రం వరకు కోలాటం, చిన్నారుల నృత్యాలు, పాటలు పాడి సందడి చేశారు. ఆత్మీయ సమ్మేళనంలో అప్పుడు పని చేసిన ముగ్గురు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల కుటుంబ సభ్యులు, 120మంది పాల్గొన్నారు

## బంజారా సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో తీజ్

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) - జులై 28**





దామరచర్ల మండలం గణేష్ పాడ్ గ్రామంలో నిర్వహించిన గిరిజన ఆచార సంప్రదాయ పండుగ తీజ్, వేడుకల్లో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, డి.సి.సి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ కు ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు, గిరిజన మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు తీజ్ అనగా గోదుమ మొలకలు అని అర్థం. ఈ పండుగను పెళ్ళి కాని అమ్మాయిలు శ్రావణ మాసంలో భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజులు అత్యంత వైభవంగా జరుపుకుంటారు అని అన్నారు.గిరిజన అడపడుచుల తో కలసి గిరిజన సంప్రదాయ నృత్యం చేశారు.

### ఓల్డ్ బోయిన్ పల్లిలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ జూలై 28:**



ఆషాడ మాసం బోనాల పండుగను పురస్కరించుకొని ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ కాలనీ, బస్తీలలో ఆలయాలన్ని ఘనంగా ముస్తాబయ్యాయి. వివిధ ఆలయాలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ... బోనాల పండుగ సందర్భంగా ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో ప్రతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు. ఆలయాల నిర్వాహకులు ముఖ్య అతిథులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్రే జంగయ్య, మక్కల నర్సింగ్ రావు, మన్నే ఉదయ్ యాదవ్, గడ్డం నర్సింగ్ రావు, బుర్రి యాదగిరి, చందు యాదవ్, రాజు, విక్రమ్ రాజ్, పాల్గొన్నారు.



# అమ్మవార్లు ప్రజలందరినీ చల్లగా చూడాలి








### బోనాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించిన నేతలు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 28:**

కంటోన్మెంట్ నియోజకవర్గం బోయిన్ పల్లి పరిధిలోని ఆలయాల్లో ఆషాఢమాసం బోనాల జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైయ్యాయి. ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో మామిడి తోరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉదయం నుండే భక్తులు ఆలయాలకు చేరుకొని అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. న్యూ బోయిన్ పల్లిలోని ఏడుగుళ్ళ దేవాలయంలో, వివిధ ఆలయాలలో ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, శ్రీ గణేష్, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్, ఏసిపి గోపాలకృష్ణ, ఇన్స్పెక్టర్లు లక్ష్మీనారాయణ రెడ్డి, సర్దార్ నాయక్, ఎస్.ఐ శివ శంకర్, బిఆర్ఎస్ నేతలు టి.ఎన్ శ్రీనివాస్, టింకు గౌడు, తదితరులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ప్రజలందరిని చల్లగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్న తోకట్ట నల్ల పోచమ్మ దేవాలయం అశోక్ కుమార్, దుర్గయ్య, అజిత్, ప్రేమ్ ముదిరాజ్, జహంగీర్ గౌడ్, రాఘురామన్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రీయ విద్యాలయములో ఈ కో క్లబ్ మిషన్ లైఫ్ ప్రోగ్రాం






ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్)
జూలై : 28

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణము ఝరాసంగం మండలము మాచునూర్ గ్రామంలో కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించబడి నటువంటి ఈ కో క్లబ్ ఫార్ మిషన్ లైఫ్ అనే ప్రోగ్రాంలో ప్లాంట్ ఫర్ మదర్ ఏక్ పేడ్ మాకేనా అనేటువంటి ప్రోగ్రాం లో మన గౌరవనీయులైనటువంటి ప్రధానమంత్రి పిలుపు మేరకు ఏక్ పెడ్ మాకే నామ్ అనేటటువంటి ప్రోగ్రాం ద్వారా విద్యార్థులు తమ తల్లితో కొత్త మొక్కలను నాటడం జరిగింది ఈ కార్యక్రమానికి సుమారు 70 నుండి 80 పేరెంట్స్ పాలు కావడం జరిగింది ఈ ప్రోగ్రాం ద్వారా ఈ రోజు నుంచి ఆగస్టు 30 వరకు సుమారు 200 మొక్కలను నాటాలని అంచనా పెట్టుకున్నారు విద్యార్థుల యొక్క పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులు ఒక మొక్కను డొనేట్ చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమం అనేది కేంద్రీయ విద్యాలయఝ రాసంఘం యొక్క కొత్త బిల్డింగ్ అనగా మాచ్నూర్ లో జరిగింది ఈ కార్యక్రమాన్ని కేంద్రీయ విద్యాలయ ఝరాసంఘం యొక్క ప్రిన్సిపాల్ మనీష్ కుమార్ మందోటియ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడైనటువంటి శివానంద్, హరిప్రకాష్, మొయినుద్దీన్ అండ్ తదితర విద్యార్థుల యొక్క పేరెంట్స్ పాల్గొనడం జరిగింది.



## అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలో దోమల నివారణ చర్య లేనట్టేనా...?

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)
ఆర్ భరత్ జులై 28



అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని మల్లంకుంట చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇండ్లలోకి దోమల బెరద ఎక్కువైందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. దోమల నివారణ పై అచ్చంపేట మున్సిపాలిటీ చర్యలు తక్షణమే తీసుకొని దోమల మందు పిచికారి చేసి దోమలు నివారించేందుకు పత్రిక ప్రకటన ద్వారా మున్సిపాలిటీ అధికారులకు తెలియజేయడం జరుగుతు%శీ%దన్నారు. నేటి వరకు దోమల నివారణ పై మున్సిపాలిటీ కి సంబంధించిన వారు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని క్షేత్రస్థాయిలో పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. రోజురోజుకు దోమ బెదద అధికమై పోతుందన్నారు. దోమలు అధికంగా కావడం పట్ల పట్టణంలో నివసిస్తున్న ప్రజలు డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, వంటి విష జ్వరాలతో తీవ్ర అస్వాస్థకు గురవుతున్నారని ప్రజలు అంటున్నారు. కావున అచ్చంపేట మున్సిపాలిటీ కమిషనర్ మరియు సంబంధిత అధికారులు స్పందించి మల్లంకుంట చుట్టుపక్కల ఉన్న కాలనీలలో దోమల మందు శారి టేజర్ చేసి దోమల నివారణ చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



## ట్రిపుల్ ఐటి సీటు సాధించిన విద్యార్థినికి రావుల ఆర్థిక సాయం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థినికి మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర రెడ్డి పదివేల ఆర్థిక సాయం అందజేశారు. వనపర్తి బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 9.8 జిపిఏ సాధించి బాసరలో ఐఐటి సీటు తెచ్చుకుని వెళ్లేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతోందని పాఠశాల ఉపాధ్యాయురాలు చెన్న పద్మ రావుల దృష్టికి తెచ్చారు. దీంతో వెంటనే పదివేల ఆర్థిక సాయం చేసి ఘన సత్కారం చేశారు. కార్యక్రమంలో నందిమల్ల శారద అశోక దంపతులు, యాదయ్య, బాలయ్య పాల్గొన్నారు.

## శాసన మండలి సభ్యులు కూర రఘోత్తంరెడ్డి కి వినతి పత్రం

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( నారాయణఖేడ్ )
జూలై : 28



ఈ రోజు నారాయణఖేడ్ శాసన సభ్యులు శ్రీ పట్లోల్ల సంజీవరెడ్డి గారికి మరియు శాసన మండలి సభ్యులు శ్రీ కూర రఘోత్తం రెడ్డి గారికి G.O. 317 భాదితులు నారాయణఖేడ్ డివిజన్ 2017 %ు=ు% ఉపాధ్యాయ బృందంచే G.O.317 సమస్యను త్వరి తగతిన పరిష్కరించి, కోల్పోయిన స్థానికతను కల్పించ వలసిందిగా ఇట్టి విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్ళి మా సమస్యను నూతన DSC నియామకాల కంటే ముందే పరిష్కరించ వలసిందిగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## ఘనంగా బోనాల సంబరాలు



### పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్)
జూలై :28

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రాపురం పట్టణంలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సి అంజిరెడ్డి గారు మరియు వారి సతీమణి భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి పాల్గొనడం జరిగింది. సందర్భంగా వారు కట్టమీద పోచమ్మ దేవాలయంలో మరియు బీహెచ్ఈఎల్ పెద్దమ్మ టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. దేవాలయ కమిటీ సభ్యులకు ఘనంగా కాలువలతో సన్మానం చేయడం జరిగింది. అనంతరం శ్రీనివాస్ నగర్ కాలనీ ఎంఐజి తదితరుల దేవాలయాలు యందు పూజలు నిర్వహించడం జరిగింది.

## పట్టణంలో దోమల నివారణ చేసి విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి



### - ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) జూలై - 28

మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ అధికారులతో మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పట్టణంలో డ్రైనేజ్ సమస్యలు అధికంగా ఉన్న వార్డులో ప్రతిరోజూ శుభ్రపరచాలి అలాగే ఎప్పటికప్పుడు సానిటైజేషన్ చేస్తూ దోమలను పూర్తిగా కట్టడి చేసి డెంగ్యూ, మలేరియా లాంటి విష జ్వరాలను పూర్తిగా కట్టడి చేయాలని సూచించారు. అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్లాస్టిక్ కవర్ల నియంత్రణ కార్యక్రమం, వన మహోత్సవం, 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

## ఒలంపిక్స్ లో పథకం యావత్తు దేశానికి గర్వకారణం

### - మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ జులై 28:



ప్యారిస్ లో జరుగుతున్న 33వ. ఒలంపిక్ క్రీడలలో భారత షూటర్ మను భాకర్ 10 మీటర్ల ఎయిర్ ఫిస్టల్ విభాగంలో కాంస్య పథకం సాధించడం యావత్తు దేశానికి గర్వకారణం అని మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్ పేర్కొన్నారు. విశ్వ క్రీడల్లో భారత్ తరపున కాంస్య పతకం సాధించిన మొట్ట మొదటి మహిళా షూటర్ మను భాకార్ చరిత్ర సృష్టించారన్నారు. 117 మంది సభ్యులతో కూడిన భారత బృందం ఒలంపిక్ క్రీడల్లో మరిన్ని పథకాలు సాధించి దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన కొనియాడారు. ఒలంపిక్ క్రీడల్లో కాంస్య పతకంతో భోనీ చేసి భారతదేశాన్ని పథకాల పట్టికలో చేర్చిన మను బాకర్ ను దేశ క్రీడాకారులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఒలంపిక్ క్రీడల్లో పథకం సాధించడం పట్ల అసోసియేషన్ సభ్యులు, సీనియర్ క్రీడాకారులు, తదితరులు వర్షం ప్రకటించారు.



## జేమ్స్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీలో వనపర్తి వాసులకు చోటు

- ఉపాధ్యక్షులుగా గోనూరు రాజు, సహాయ కార్యదర్శిగా కౌన్సిలర్ బ్రహ్మం చారి

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

జేమ్స్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీలో వనపర్తి బులియన్ మర్చంట్ సభ్యులకు స్థానం లభించింది. ఆదివారం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జగదీష్ ప్రసాద్ వర్మ, చందా శ్రీనివాస్, కోశాధికారి సురేష్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వంగూరు రమేష్ ల ఆధ్వర్యంలో అసోసియేషన్ ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తికి చెందిన బులియన్ మర్చంట్ మాజీ అధ్యక్షులు గోనూరు రాజును రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, 14వ వార్డుకు చెందిన కౌన్సిలర్ బులియన్ మర్చంట్ సభ్యులు బ్రహ్మం గారిని జాయింట్ సెక్రటరీగా నియమించి ఘనంగా సన్మానించారు. రాష్ట్ర కమిటీలో వనపర్తి సభ్యులకు పదవులు రావడంతో వనపర్తి బులియన్ మర్చంట్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాభినందనలు తెలిపారు.



## ఓరుగంటి మనోహర్ శర్మ దంపతులకు ఘన సత్కారం

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తికి చెందిన ప్రముఖ వాస్తు జ్యోతిష్య నిపుణులు ఓరుగంటి మనోహర్ శర్మ దంపతులకు ఆదివారం ఘన సత్కారం లభించింది. తెలంగాణ లోని యాదగిరిగుట్టలో శ్రీ లక్ష్మీ నృసింహ వేద విద్యాలయంలో తెలంగాణ విదత్సభ అష్టమవార్షిక విద్వత్ సమ్మేళనం జూలై 27,28 వ తేదీలలో జరిగింది. ఈ సమ్మేళనంలో రాబోయే శ్రీ విశ్వావసు నామ సంవత్సర పండుగలు నిర్ణయించడం జరిగినది. దాదాపుగా 45 సంవత్సరాల నుండి పంచాంగ గణనం చేస్తూ ఉమ్మడి పాలమూరు జిల్లాకే కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చి, ముహూర్త విషయాలలో అలాగే ఇతర కార్యక్రమాలలో సేవలందించిన మనోహర్ శర్మ సిద్ధాంతి పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని సన్మానించిన క్రికెట్ క్రీడా చిన్నారులు

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి జిల్లా కేంద్రంలోని అభి స్పోర్ట్స్ క్రికెట్ శిక్షణ శిబిరానికి చెందిన చిన్నారులు ఆదివారం జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వనపర్తి జిల్లాకు నూతనంగా వచ్చిన ఎస్పీ రావుల గిరిధర్‌ను అభి స్పోర్ట్స్ క్రికెట్ శిక్షకుడు రాంబాబు ఆధ్వర్యంలో చిన్నారులు జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనతో కలిసి క్రికెట్ ఆడారు. అనంతరం శాలువా కప్పి తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న చిన్నారులు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ హోదాలో ఉంటూ తమతో ఓ క్రీడాకారుడిగా కలిసిపోయి తమను ఉత్సాహపరిచాడని చిన్నారులు ఆనందం వ్యక్తం చేశారు.






# సాహిత్యం సమాజహితం కోరుతుంది

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

సాహిత్యం సమాజ హితాన్ని, సామాజిక ప్రయోజనాన్ని కోరుతుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి పట్టణం లోని యాదవ సంఘ భవనంలో ప్రముఖ కవి రచయిత నాగవరం బాల్ రాం రచించిన రిఫ్లెక్షన్స్ పుస్తకావిష్కరణ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పుస్తకావిష్కరణ చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహిత్యం ఒక దేశ సంస్కృతిని ప్రతిబింబింపజేయడమే గాక మానసిక వికాసం, పరిణితిని కలిగిస్తుందని వివరించారు. నాగవరం బాల్ రాం గత యాభై ఏళ్లు తమ సాహిత్య జీవితంలో మనిషికి సమాజానికి సంబంధించిన అనేక అంశాలను వివిధ కోణాలలో విశ్లేషించి కవితలు రాశారని అన్నారు. సమాజంలో వివాదాలు, వివక్షలు లేకుండా ప్రశాంతంగా ఉండేలా మనిషి ఎదగాలనేది ఆయన ఆకాంక్షగ నిరంజన్ రెడ్డి తెలిపారు. మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత జీవితంలోనూ సాహిత్య జీవితంలోనూ నాగవరం బాల్ రాం అజాత శత్రువుగా ముందుకు సాగుతున్నారని కొనియాడారు. రిఫ్లెక్షన్స్ కవితలు నేటితరం చదవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అందుకు ఆ పుస్తకాలు జిల్లాలోని ప్రతి పాఠశాలకు అందజేసేలా తాను ఆర్థిక సాయం అందజేస్తానని అన్నారు. నిర్వాహకులు కవి, రచయిత బాల్ రాం ను శాలువా పూల మాల జ్ఞాపికలతో సన్మానించారు. అతిథులుగా సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు లక్ష్మయ్య ప్రముఖ వైద్యులు డా భూపెష్ కుమార్,సుజాతమ్మ కిరణ్ కుమార్,సత్తార్,చిన్న రాములు, కౌన్సిలర్స్ వాకిటి శ్రీధర్,నాగన్న,గులాం ఖాదర్ సాహితీ వేత్తలు కోట్ల వెంకటేశ్వర రెడ్డి వనపట్ల సుబ్బయ్య, డా.వీరయ్య బైరోజు చంద్ర శేఖర్,నారాయణ రెడ్డి, బండారు శ్రీనివాసులు,వహీద్ ఖాన్, మద్దిలెటి తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి

- నవభారత్ ఆధ్వర్యంలో కడుకుంట్లలో మొక్కలునాటిన కృష్ణ సాగర్ బృందం



**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:** ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణతో పాటు పంట పొలాలలో మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని సాగర్ స్నేక్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కృష్ణసాగర్ పిలుపునిచ్చారు. ఆదివారం కడుకుంట్ల గ్రామంలో నవభారత్ ఆధ్వర్యంలో చేపట్టిన ఒక గ్రామం, ఒక మొక్క అనే కార్యక్రమంలో భాగంగా సాగర్ స్నేక్ సొసైటీ బృందం గ్రామానికి చేరుకొని రైతులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ కవర్లు వాడడం వల్ల భూమి పొరల్లోకి కవర్లు చేరి వర్షాలు కురిసినప్పుడు నీరు పొరల ద్వారా కిందికి ఇంకకుండా ప్లాస్టిక్ కవర్లు అడ్డు పడతాయని సూచించారు. కవర్ల వాడకం వల్ల మహా వృక్షాలకు సైతం నీరు అందకపోవడంతో ఎండిపోతాయని అన్నారు. చెట్లు ఎండిపోవడం వల్ల భూమి మీద ఉష్ణోగ్రతలు పెరిగి సకాలంలో వర్షాలు రాక తేమ ఆవిరై వాతావరణం లో కార్బన్ డయాక్సైడ్ పెరిగి మనుషులకు ప్రాణవాయువు తగ్గుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు తమ వ్యవసాయ పొలాల్లో చెట్లు పెంచడం వల్ల చెట్ల మీద పక్షులు గూళ్ళు పెట్టి అక్కడే నివాసం అంటూ పంటలపై ఉండే చీడపురుగులను తిని రైతుకు పిచికారీ మందులు వాడే అవసరం లేకుండా చేస్తాయన్నారు. అనంతరం హై స్కూల్ హెడ్మాస్టర్ భాస్కర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోవర్ధన్ నవభారత్ అధ్యక్షులు విష్ణు స్నేక్ సొసైటీ సభ్యులు చిలుక కుమార్ రాగి అక్షయ్ గోపాల్ నవీన్ లోకేష్ అవినాష్ గ్రామస్తులు రవి కిరణ్ పాల్గొన్నారు.



## ఘనంగా అచ్యుత రామారావు జన్మదిన వేడుకలు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** ఆనాటి తెలుగు ప్రజల ఆరాధ్య దైవం దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు అత్యంత సన్నిహితుడు, సీనియర్ రాజకీయ నాయకులు అచ్యుత రామారావు 80వ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. గోపాల్పేట మండలం బుద్ధారం గ్రామానికి చెందిన ఆయన క్రమశిక్షణ కలిగిన రాజకీయ నాయకుడిగా వివిధ హోదాల్లో ప్రజలకు సేవలదించారు. గ్రామానికి సర్పంచుగా, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా, రైల్వే బోర్డు సభ్యులుగా, సింగిల్ విండో అధ్యక్షులుగా ఎన్నెన్నో పదవులు అనుభవిస్తూ 80 దశకం లోకి అడుగుతున్న సందర్భంగా ఆయన ప్రియ శిష్యుడు న్యాయవాది బుచ్చన్న ఆధ్వర్యంలో తన నివాసంలో కేక్ కోసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుడి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆరోగ్యవంతమైన జీవితం గడుపుతూ ప్రజలకు మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఊషన్న, జయప్రకాశ్, ద్వారపోగు వెంకటేష్, ప్రసాద్, గట్టు, చిరంజీవి, ఖాజా బాబా, పాషా పాల్గొన్నారు.

